రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ప్రకాశం



జిల్లా వార్తలు

గురువారం | 30-4-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 659 పేజీలు: 2 వెల : రూ.2

# పేదల పాలిట ఆత్మబంధువు..

# కిలాడి



☀ అనాధలకు కడుపునిండా భోజనం పెడుతున్న మానవతావాది ☀ ప్రతినెలా పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ ☀ సేవే ధ్యేయంగా ముందుకుసాగుతున్న జుట్టూరి చిన్ని ☀ ప్రజల మన్ననలు పొందుతున్న కిలాడి ☀ సేవలోనే సంతృప్తి ఉందంటున్న చిన్ని





కందుకూరి, ఏప్రిల్ 29 (జాతీయ వార్త): అనాధలు.. నిరుపేదలు... నిరాధారణకు గురైన వారికి కిలాడి ఓ అండ. అన్నంపరబ్రహ్మ స్వరూపం... ఒక్కో మెతుకు బతుకును తెలుపుతోంది..!! ఈ విలువ తెలియక చాలామంది పరబ్రహ్మస్వరూపాన్ని వృధా చేస్తున్నారు. మరి కొంతమంది అన్నం విలువను పదిమందికి తెలియచేసేలా పాటుపడుతున్నారు. వృధా ఖర్చులను మానుకొని, అన్నార్తులకు అనాధలకు అన్నం పెట్టే కార్యక్రమం చేపడుతున్నారు. వ్యక్తిగతపనుల మీద బయట ప్రాంతాలకు వెళ్లి ఒక్క పూట భోజనానికి దూరమైతే, మనం పడే వేదన అంతా ఇంతా కాదు.. అటువంటిది, నిరంతరం ఆహారం లేక అలమటిస్తున్న ఎంతోమందికి ఆకలి తీర్చే బాధ్యతను భుజాన వేసుకుంటే అందులో కలిగే సంతృప్తి జీవితకాలం శాశ్వతం అంటున్నారు కిలాడి. ఒక రోజుతో సరిపెట్టుకోకుండా మేమున్నామంటూ వందలాదిమంది క్షుద్బాధతీరుస్తూ మానవత్వాన్ని చాటుతూ.. ఇతరులు ఆకలితీరుస్తున్న జుట్టూరి చిన్ని అలియాస్ కిలాడిపై 'జాతీయ వార్త' అందిస్తున్న ప్రత్యేక కథనం..!!

జుట్టూరి చిన్ని (కిలాడి) ఉలవపాడు, సింగరాయకొండ మండలాల్లోని పలు గ్రామాల్లో తన సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నారు. తాను సంపాదించిన దానిలో కొంత భాగంగా సేవ కార్యక్రమాల్లో ఖర్చు పెడుతున్నారు. పేదలు అన్నా.. అంటే నేనున్నా..! అంటూ వారికి తనవంతు సాయం అందిస్తున్నారు. బుధవారం ఉలవపాడు మండలం చాకిచెర్ల గ్రామంలో 80 కుటుంబాలకి నెలకి సరిపడా నిత్యవసర సరుకులు అందించారు. జన్మనిచ్చిన ఊర్లో తనకున్న దానిలో సహాయం చేయడం తనకు ఆత్మసంతృప్తినిచ్చిందని ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు కొనసాగుతాయని చిన్ని కిలాడి వెల్లడించారు. అదేవిధంగా ఆ ఊరిలోని నిరుపేదలకు ఇక ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తానని చెబుతున్నారు. జుట్టూరి చిన్ని నిస్సహాయ స్థితిలో ఉన్నటువంటి పేద ప్రజలకు కనీస సదుపాయాలు లేని వారికి కూడు, గూడు, గుడ్డ కల్పిస్తు అందరి మన్ననలు పొందుతున్నారు. ఎవరూ ఆకలికేకలతో ఉండకూడదని అంటారు.. ఈ చిన్ని. అందుకే తనకు తోచిన విధంగా సాయం అందిస్తుంటానని మంచిమనసును చాటుకుంటున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఎందరికో ఆర్థికంగా సాయమందించడమే గాకుండా అనాధలు.. నిరుపేదలు... నిరాధారణకు గురైన కడుపునిండా భోజనం పెడుతున్న ఈ కిలాడికి ఆయా గ్రామస్థులు అభినందిస్తున్నారు.









జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక







## పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

*** కిలో పొగాకుకు రూ.360 మద్దతు ధర కల్పించాలి * సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వంకాయలపాటి శ్రీనివాసరావు**

**టంగుటూరు, ఏప్రిల్ 29 (జాతీయ వార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని పొగాకు రైతులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వంకాయలపాటి శ్రీనివాసరావు కోరారు. కిలో పొగాకుకు రూ.360 చొప్పున మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పొగాకు రైతులకు మద్దతు ధర కల్పించాలన్నారు. టంగుటూరు పొగాకు వేలం కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ముందుగా వేలం ప్రక్రియను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఏడాది బ్యారనుకు రూ.4 లక్షల వరకు రైతులు నష్టపోయారన్నారు. ఈ ఏడాది రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది సగటు ధర రూ.220గా ఉంటే.. ప్రస్తుతం గరిష్ఠ ఆరంభం ధర రూ.210గా నిర్ణయించారు. రాష్ట్రంలో నాణ్యమైన దిగుబడులు ఉన్నప్పటికీ, ఉత్పత్తి పెరగలేదు. అయినప్పటికీ తక్కువ ధరలకు కొనుగోలు చేసి మార్కెట్‌ను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఆయన వెంట సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి జుజ్జురి జయంత్ బాబు, రాష్ట్ర కమిటీ సభ్యుడు మాల్యాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంకణాల ఆంజనేయులు, మండల నాయకులు రాము, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి

**కందుకూరు, ఏప్రిల్ 29 (జాతీయ వార్త):** కందుకూరు పట్టణంలో నిర్వహించే మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనిచ కార్మిక వర్గం పాల్గొనాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జి రమేష్, ఎస్ కే సల్మా బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆరోజు ఉదయం కందుకూరు కోటారెడ్డి హాస్పిటల్ సెంటర్ నుండి ఎల్ఐసి ఆఫీస్ వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ, కార్మిక, శ్రామికులు పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు.

# పెండింగ్ కేసులపై దృష్టి సారించండి

*** చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు**
*** డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం**
*** సబ్ డివిజన్ పరిధిలో నెలవారీ నేర సమీక్ష**





**కందుకూరు, ఏప్రిల్ 29 (జాతీయ వార్త):** కందుకూరు సబ్ డివిజన్ పోలీసు ఆఫీసు కార్యాలయంలో బుధవారం డీఎస్పీ బాలసుబ్రమణ్యం నెలవారీ నేర సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రాత్రివేళ నిఘా పెంచాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. అంతకుముందు పెండింగ్ కేసుల ఫైళ్లను పరిశీలించారు. ఈ సమావేశంలో కందుకూరు సీఐ, అన్వర్ భాష, గుడ్లూరు సీఐ, సురేష్, కందుకూరు టౌన్, కందుకూరు రూరల్, ఉలవపాడు, గుడ్లూరు లింగసముద్రం వలేటివారిపాలెం కొండేపి మర్రిపూడి, పొన్నలూరు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ముగ్గురు జూదరుల అరెస్ట్

**గుడ్లూరు, ఏప్రిల్ 29 (జాతీయ వార్త):** పేకాట శిబిరంపై దాడి చేసి ముగ్గురు జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన మండల కేంద్రమైన గుడ్లూరులో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. గుడ్లూరు ఎస్టీ కాలనీలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న ఎస్ఐ వెంకట్రావు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ 2640 వేలు నగదును, రెండు సెల్ ఫోన్లు, ఒక బైకును స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిని కందుకూరులో కోర్టుకు హాజరు పరచన్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎవరైనా పేకాట ఆడినా, అసాంఘిక



కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

# మహిళపై దాడి కేసులో నిందితుడికి జరిమానా

**గుడ్లూరు, ఏప్రిల్ 29 (జాతీయ వార్త):** మండలంలోని పురేటిపల్లి గ్రామ పరిధిలో 2023 సంవత్సరంలో జరిగిన మహిళపై దాడి కేసులో నిందితునికి కోర్టు జరిమానా విధించింది. వివరాల్లోకి వెళ్తే, పురేటిపల్లి గ్రామానికి చెందిన రూపినేని సుశీల అనే మహిళపై గణిపినేని వెంకటేశ్వర్లు అనే వ్యక్తి కాళ్లతో, చేతులతో దాడి చేసిన ఘటనపై అప్పటి ఎస్ఐ కె.ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అనంతరం నిందితుడిపై కందుకూరు కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో బాధితురాలి తరఫున ఏపీపీ వరకుమారి వాదనలు వినిపించారు. అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నిఖిల్ రెడ్డి ఇరువురి వాదనలు పరిశీలించారు. విచారణలో నిందితుడు చేసిన నేరం రుజువు కావడంతో, కోర్టు నిందితునికి వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

## నేడు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పర్యటన

**కందుకూరు, ఏప్రిల్ 29 (జాతీయ వార్త):** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గంలో గురువారం విస్తృతంగా పర్యటించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు మాలకొండపై శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించనున్నారు. సాయంత్రం 4.30 గంటలకు లింగసముద్రం మండలం చినపవని పంచాయతీలోని సత్యనారాయణపురం గ్రామంలో రూ.26 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభిస్తారు. అలాగే 6 లక్షలతో దాతలు నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను కూడా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాల్లో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546